


# పూలపిల్ల

## కాకాని కమల

సాయంత్రం ఆరు గంటలు కావస్తూంది.

మెయిన్ బజార్‌లోని కూరల మార్కెట్ సందడిగా ఉంది. మాలచ్చి పూలబుట్టతో లైటు స్తంభం కిందికి వచ్చి కూర్చుంది. ఏటవాలుగా ఉన్న చెక్కబల్లని వేసి ధాని మీద తెల్లటి తడి గుడ్డని పరిచింది.

ఆ గుడ్డ మీద పూలదండల్ని వరుసలుగా అందంగా అమర్చింది. కనకాంబరం, మల్లి, గులాబి, జాజి, మరవం, దవనం, లిల్లి... మొదలైన పూలతో నేర్పుగా అల్లిన దండలు... అమ్మకానికి సిద్ధం చేసింది.

మిగిలిన పూల బుట్ట అందుకుని దారం చేతుల్లోకి, తీసుకొని పూల అల్లకం మొదలుపెట్టింది.

అది నగరంలో కెల్లా పెద్ద కూరగాయల మార్కెట్టు.

వళ్ల మార్కెట్, పూల మార్కెట్ వేరే ఉన్నాయి.

కాని మాలచ్చి ఆ కూరగాయల దుకాణాల దగ్గరే పూల వ్యాపారం కూడా చేస్తుంది.

మార్కెటుల్లో ఆ చివర మాలచ్చి తండ్రి సింహాద్రిది పెద్ద కూరగాయల దుకాణం.

తల్లి తండ్రి అక్కడ బేరం చూసుకుంటారు. మాలచ్చి ఈ చివర కూర్చొని పూలు అమ్ముతుంది. పగటి కంటే సాయంత్రాలు ఆ మార్కెట్ చాలా రద్దీగా ఉంటుంది.

రాత్రి మాలచ్చి తండ్రి సింహాచలం సింహాద్రి కొండకి వెళ్లి తిరిగొస్తూ పనసకాయలు, జీడిగింజలు, సంపెంగ పూలు తెచ్చాడు.

మాలచ్చికి ఆ పూలంటే ప్రాణం.

బంగారం పూలకి పరిమళం అద్దినట్లు పసుపు రంగుతో ఉన్న ఆ పూల ఘుమఘుమతో మాలచ్చి దుకాణమే కాదు, పరిసరాలూ ఘుమఘుమ లాడిపోతున్నాయ్.

తామరాకుల్లో కట్టిన ఆ సంపెంగ పూలని నాలుగేసి పూలని ఒక గుత్తిగా కట్టి వాటిని బల్ల మీద పెట్టింది. మధ్యమధ్య కూజా లోంచినీళ్లు తీసి సన్నగా పూల మీద చిలకరిస్తూంది. ఉన్నట్లుండి గప్పున వీధి దీపాలు వెలిగాయ్. పాలు ఒలికినట్లు ఆ సందంతా వెలుగుతో నిండిపోయింది.

మాలచ్చి రెండు చేతులు జోడించి దీపం కేసి చూస్తూ దణ్ణం పెట్టుకొంది.

మల్లి పూల అల్లకంలో నిమగ్నం అయ్యింది. ఆమె యాంత్రికంగా పూలు కడుతున్నా మాటి మాటికి తల ఎత్తి సందు చివర కేసి చూస్తుంది.

రెండు మూరల తాజా విరజాజి పూలదండ తామరాకులో పొట్లం కట్టి బల్ల పక్కన తడిబట్ట మీద పెట్టింది ఎప్పటిలాగానే. వాటితో పాటు ఓ రెండు రూపాయలకి సంపెంగి పూలు కూడా కట్టి పక్కన పెట్టింది.

"ఈ రోజు ఆ దొరబాబుకి సంపెంగ పూలు కూడా ఇయ్యాలి." అనుకుంది.

రోజూ మంచి తాజాపూలు దండకట్టి పొట్లం కట్టి ఆ దొరబాబు కోసం ఉంచుతుంది.

సాయంత్రం ఆరు గంటలు అయిన కొద్ది సేపటికి ఆ సందు చివర మలుపు తిరిగి మాలచ్చి పూల దుకాణానికి పది గజాల దూరంలో రాజహంసలా తెల్ల కారు వచ్చి ఆగుతుంది.

దాంతో పాటే అహ్లాదమైన వాద్య కచేరీలా హారన్ మోగుతుంది.

అతను.... కారు తలుపు అద్దం పూర్తిగా కిందికి దించి తల బయటికి పెట్టి మాలచ్చి పూల కొట్టు కేసి చూస్తాడు. అప్పటికే మాలచ్చి కూర్చున్న చోటు నుంచి లేచి సిద్ధంగా కట్టి పెట్టిన పూల పొట్లం తీసుకొని కారు దగ్గరికి వెళ్లి ఆ దొరబాబుకి ఇస్తుంది.

అతను పర్సులోంచి రెండు రూపాయలు తీసి మాలచ్చికి ఇచ్చి చిరునవ్వుతో పూలు అందుకుంటాడు.

"అంతే కదా?" అంటాడు డబ్బు ఇస్తూ.

"అంతే దొర" అంటుంది.

కారు వెళ్లిపోతుంది.

మడత నలగని బట్టల్లో హుందాగా చిరునవ్వులు చిందిస్తూ చందమామలా ఉండే ఆ దొరబాబు అన్నా అయన చిరునవ్వు అన్నా మాలచ్చికి తగని అపేక్ష.

ఇటు సూర్యుడు అటు పొడుస్తాడేమోగాని అయన మాత్రం సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వెడుతూ పూలు కొనకుండా మాత్రం ఉండడు.

ఆఖరికి వానపడుతున్నా కూడా అయన ఇంటికి వెడుతూ దారిలో మాలచ్చి దుకాణం ముందు ఆగుతాడు.

మాలచ్చి తాటాకు గొడుగులో కారు దగ్గరికి వెళ్లి పూల పొట్లం అందిస్తుంది.

ఎప్పుడైనా మాలచ్చి దుకాణం తెరవక, ఇంటిదగ్గరే ఉండిపోతే...

"ఒసే మాలచ్చి! నిన్న మీ దొరబాబు కారు వచ్చివెళ్లిపోయిందే. వేరే ఏ దుకాణంలో నయినా పూలు కొనుక్కుని ఉంటాడు. రేపట్నుంచి రాడేమో..." అని ఎగతాళి చేసేవారు పక్క కూరగాయల దుకాణాల వాళ్లు.

మాలచ్చి ముఖం చిన్నబుచ్చుకునేది.

నిజంగానే దొరబాబు రాడేమో అని ఖంగారుపడేది లోలోన.

కాని దొరబాబు కారు కనిపించగానే ప్రాణం వచ్చినట్లయ్యేది.

దొరబాబు వయస్సు ముప్పై - ముప్పై ఐదు కంటే ఎక్కువ ఉండదు.

బాగా ధనవంతుడని చూడగానే చెప్పొచ్చు.

పెద్ద ఉద్యోగం కూడా ఉండే ఉంటుంది. పైగా భార్య అంటే బోల్డంత ప్రేమ.



**బిల్లు**

"అదేంటండీ డాక్టరుగారూ! పన్ను పీకించుకున్నందుకే ఇంత బిల్లా! ఇది చాలా అన్యాయమండీ!"

"ఏమిటమ్మా అన్యాయం? పన్ను లాగుతున్నప్పుడు మీరు వేసిన కేకలకు ఇద్దరు అసిస్టెంట్లు గుండె ఆగి చచ్చారు. అందుకే బిల్లు దండిగా వేశాను!"

'ధనశ్రీ' [పీపల్‌పహాడ్]

రోజూ ఇంటికి పూలు తీసుకెళ్లడం చూస్తుంటే భలే ముచ్చట అనిపిస్తుంది మాలచ్చికి.

అంతేకాదు. మనసు ఏ లోకాల్లోనో విహరించి శరీరంలో కలకలం, రేపుతూంది.

మా లచ్చికి వయసు ఎక్కువేం లేదు. పదిహేను వచ్చాయి. కాని సింహాద్రి కూతురికి సంబంధాలు వెదుకుతున్నాడు.

మాలచ్చి మనసు దొరబాబు లాంటి భర్త దొరికితే బాగుణ్ణు అని కలలు కంటూంది.

కాని అది జరగని పని అని తెలుసు. ఒక్కర్తే కూతురన్న అపురూపంతో సింహాద్రి మంచి సంబంధం చెయ్యాలని చూస్తున్నాడు. "మహా అయితే ఏ పళ్ల దుకాణమో, పచారీ షాపో ఉన్న వాడ్ని పట్టుకొస్తాడు గాని దొరబాబు లాంటి వాడ్ని ఎక్కడ్నుంచి తెస్తాడు నాన్న?" అనుకుంటుంది మాలచ్చి.

ఆ దొరబాబుని సంవత్సరం నుంచి చూస్తుంది మాలచ్చి. పూల కోసం వస్తున్నాడు.

అంతకుముందు ఎక్కడ ఉండేవాడో, అయన ఎవరో ఏమీ తెలియదు.

కొత్తలో అయన స్వయంగా కారు దిగి వచ్చి మాలచ్చి దుకాణం ముందు నిల్చుని బేరం చెయ్యకుండా పూలదండలు కొనేవాడు.

తిరిగి కారులో వెళ్లిపోయేవాడు.

కాని వారం రోజులు అయ్యాక అయన కారు తన దుకాణం ముందు ఆగటం చూసి గభాల్న మాలచ్చి లేచివెళ్లి అయనకి పూలు ఇచ్చింది.

అంతేకాదు - "బాబుగారూ! మీ రా కారులోనే కూర్చోండి. పూలు నే తెచ్చి ఇస్తాను. మారాజులు. ఇంత చిన్న దానికి మీరు కారెందుకు దిగాలి?" అని కూడా చెప్పింది.

పతన కావటంతో ఓ పావలా కూడా తగ్గించింది.

ఈ విషయం తక్కిన కూరగాయల దుకాణాల వాళ్లు కూడా గమనించారు.

"ఏంటే మాలచ్చిమి. నీకు మంచి బేరమే తగిలింది" అనేవారు.

"అయన పూలే తింటాడేమో. కూరగాయలు తినడేమో." అనే వారు ఎకసెక్కెంగా.

"అయనకి పెండ్లాం అంటే ఎంత ప్రేమో. రోజూపూలు తీసుకెడతాడు" అని చెప్పుకొనేవారు.

"నిజంగానే దొరబాబుకి పెండ్లం అంటే చాలా ప్రేమ ఉండే ఉంటుంది. అయినా....

'పీ..పీ..'

మాలచ్చి ఉలిక్కిపడింది.

మెత్తగా కారు శబ్దం. దానితోపాటే సన్నాయి పాడినట్లు హారన్ వినిపించటంతో చప్పున తల ఎత్తింది.

మాలచ్చి గభాల్న లేచి పూల పొట్లాలు పట్టుకొని కారు దగ్గరికి పరిగెత్తింది.

దొరబాబు అలవాటు ప్రకారం పర్సు తీసి రెండు రూపాయల నోటు అందించాడు.

తామరాకుల మధ్య నుంచి ఘుమఘుమలాడుతున్న సంపెంగలని చూడగానే అయన ముఖం వికసించింది.

చప్పున ఆ పూలని ముక్కు దగ్గర పెట్టుకుని అఘ్రాణించాడు.

మాలచ్చి పెదాలమీద గర్వంగా చిన్న నవ్వు కదిలింది.

"బాబుగారూ! రేత్తిరి మా అయ్య సింహాచలం కొండ నుంచి తెచ్చాడు. అమ్మగారి కోసం అని ఇచ్చాను" అంది.

"అలాగా ఎంత?" అన్నాడు.

"మరో రెండు రూపాయిలు ఎక్కువ బాబూ."

అయన డబ్బు అందించాడు.

"ఇదిగో చూడు. నీ పేరేమిటి?" అన్నాడు ఆసక్తిగా,

"మాలచ్చి బాబూ!" అంది సిగ్గుగా జడ చివర కట్టిన రిబ్బను ముడిపెడుతూ.

"చూడు మాలక్ష్మి. నాకు ఈ సంపెంగలంటే చాలా ఇష్టం. ఎప్పుడైనా తెస్తే నా కోసం అట్టిపెట్టు."

"నాకు తెల్వదా బాబూ! మీకు అమ్మగారంటే ఎంత పానమో..." అంది.

అతను చిరునవ్వు నవ్వాడు.

కారు వెళ్లిపోయింది.

లేత పసుపు రంగు టీ షర్టు, నలుపు రంగు ప్యాంటు, వంకులు వంకులుగా నుదుటి మీద వాలుతున్న జుత్తు పాయలూ... చొక్కాపై రెండు బటన్లు వదిలేశాడు. మెడలో బంగారు జిగిని గొలుసు మెరుస్తూంది.

ఒక అద్భుతమైన సుందర దృశ్యాన్ని చూస్తున్న దానిలా అలా నిల్చుండిపోయింది మాలచ్చి.

"నీ పేరేమిటి? మాలక్ష్మి?" చెవుల్లో అమృతం పొంగుతున్న భావన.

"ఓ మాలచ్చి! కారు వెళ్లిపోయి శానా సేపయ్యింది. ఇంకా దుకాణం మీదికి రావా ఏంది? బేరం వచ్చింది."

పక్క కూరగాయల దుకాణం రంగమ్మ పిలుపుకి ఉలిక్కిపడుతూ దుకాణం మీదికి వచ్చి కూర్చొని బేరం చెయ్యటంలో నిమగ్నం అయ్యింది.

*** *** ***

చూస్తూ ఉండగానే మరో మూడు నెలలు గడిచిపోయాయి.

ఏ మార్పు లేకుండా అన్ని యథావిధిగా, జరిగిపోతున్నాయి.

కాని -

ఉన్నట్టుండి హఠాత్తుగా మాలచ్చి దినచర్యలో మార్పు వచ్చింది. ఇటు సూర్యుడు అటు పొడవలేదు గాని అంత కలవరపాటు జరిగింది మాలచ్చి మనసులో.

నాలుగు రోజుల్నించి దొరబాబు మాలచ్చి దుకాణానికి రావటం లేదు.

ఆమె దగ్గర పూలు కొనటం లేదు.

అసలు ఆ వీధిలో ఆయన కారు కనిపించటం లేదు.

చూస్తూ ఉండగానే మరో రెండు రోజులు గడిచిపోయాయి.

దొరబాబు జాడలేదు.

మాలచ్చి మనను మననులో లేదు.

ఏదో అలజడి.

"దొరబాబు ఎందుకు రావటంలేదు?"

అదే ప్రశ్న వెయ్యి రకాలుగ తల ఎత్తుతూంది.

ఈ విషయం ఒక్క మాలచ్చిలోనే కాదు. వక్క దుకాణాల వాళ్లని కూడా కదిలించింది.

రోజా ఆయన కారు వచ్చి వెళ్లగానే నలుగురూ రకరకాలుగా చర్చించుకొని నవ్వుకొనేవారు.

కాని ఆ హడావిడి, చైతన్యం లోపించాయి.

ఈ లోపం తప్ప మిగతా అంతా మామూలుగానే ఉంది.

కాని మాలచ్చికి మాత్రం ఈ వెలితి భరించరానిదిగా ఉంది:

దొరబాబు తన దుకాణానికి ఎందుకు రావటంలేదు ?

ఆయన ఎక్కడికైనా ఊరికి వెళ్లాడా?

లేక ఒంట్లో బాగుండలేదా?

అదీకాక ఆయన పెండ్లానికేమన్నా అయిందా?

దొరబాబు ఆపీను నుంచి రోజా ఇంటి కెళ్లేది ఈ దారంటే గదా?

వారి కారు కూడా అగవడటం లేదేమిటి?

పూలంటే మోజు పోయిందా?

అబ్బే!

"వేరే ఏదో కారణం అయి ఉంటుంది" అనుకుంది.

మరో రెండు రోజులు కూడా గడిచిపోయాయి.

దొరబాబు జాడలేదు.

సింహాచలం మళ్లీ ఓ బుట్టెడు నంపెంగలు తెప్పించాడు.

ఆ పూలని చూస్తుంటే మాలచ్చికి దొరబాబే జ్ఞావకం వస్తున్నాడు.

"చూడూ! నీ పేరేమిటి?"

"మాలచ్చిమి."

"ఈ పూలంటే నాకుచాలా ఇష్టం. ఎప్పుడైనా తెప్పిస్తే నాకు ఇవ్వటం మర్చిపోకు."

తామరాకునిండా ఉన్న నంపెంగలు చూస్తుంటే మాలచ్చికి కళ్ల నిండా నీళ్లు వచ్చాయి.

"ఏందే మాలచ్చాయి? మేకపిల్ల పూలదండ నములుతుంటే చోద్యం చూస్తున్నావా?"

వక్క దుకాణం రాజమ్మ కేకకి ఉలిక్కిపడింది మాలచ్చి. అప్పటికే మేక రెండు మూరల దండ నమిలేసింది.

"ఇష్... ఇష్" కళ్లు నులుముకుంటూ మేకని తరిమింది.

"ఏందే మాలచ్చి! మీ అమ్మగాని తిట్టిందా? కళ్లంట నీళ్లెట్టుకుంటున్నావ్? లేక ఇంకా నంబంధం కుదరలేదని బుగులువడ్డావా?' కరివేపాకు కట్టలు కడుతూన్న ముత్యాలు అడిగింది.

"మాలచ్చికేం. నక్కనినుక్క. ఇయ్యాల కాకుంటే రేవయిన నంబంధం కుదురుతుంది. దాని బుగులు అది కాదులే." రాజమ్మ వేలమాడింది.

"అయితే మరేటి, మాలచ్చి దిగులు?"

"రోజా వచ్చే దొరబాబు ఐదారు దినాలుగా పూలకోసం దాని దుకాణంకి రావటం లేదు. అసలు ఈ దారంటే అగుపించటంలేదు"

"ఓసోస్... అదా నంగతి. ఈ ఇంతకి నువ్వు బుగులు పడాల్సిన అవసరం ఏం ఉందే మాలచ్చి. అళ్లు నదువులు, ఉద్యోగాలు ఉన్న మారాజులు. ఏం పని తొందరలో ఏమో. అరు రాకపోతే ఏం? నువ్వే ఆరింటికి ఓ పాలి వెళ్లి వస్తే నరిపోదా? అమ్మగార్ని నూసి పూలు ఇచ్చుకొన్నట్లు ఉంటుంది. విషయం తెలునుకొన్నట్లు ఉంటుంది."

ఆ మాటకి కొంచెం కదలిక వచ్చింది మాలచ్చిలో.

"కాని అరిల్లు నాకు తెల్వదు అత్త. వడని పోను ఎట్లపోను. నంపెంగలు అంటే అయ్యగారికి ఇష్టంట. రేత్రిరి మా అయ్య గంపెడు పూలు తెచ్చాడు" అంది.

ముత్యాలు వకవక నవ్వింది.

"మన నాగరాజుకి ఆ దొరబాబు ఇల్లు తెల్సంట. శానా పెద్ద బంగళా బాగుంటుందని ఒకసారి అంటుంటే విన్నా . రోజా కూరగాయల బండి ఏనుకొని వీధులన్నీ తిరుగుతాడు కదా? అడి కందరు తెలున్తరు. పోయి అరునుకో" అంది.

అంతే! మాలచ్చికి జీవం వచ్చినట్లయ్యింది.

"అట్లనా? అత్త జరంత నా దుకాణం చూస్తూ ఉండు" అంటూ రివ్వున తూనీగలా వరిగెత్తింది.

కూరల మార్కెట్టులో మధ్యగ ఉంటుంది నాగరాజు దుకాణం.

వగలంతా తోపుడు బండితో రోడ్లన్నీ తిరిగి సాయంత్రం కాగానే దుకాణంలో కూర్చుంటాడు.

పెద్ద కత్తితో గుమ్మడికాయని ముక్కలుగా కోస్తున్న నాగరాజు మాలచ్చి తన దుకాణానికి వరుగున రావటం చూసి "ఏంటే మేనకోడలా? ఇట్లచ్చినావ్?" అన్నాడు.

మాలచ్చి అడిగిన ప్రశ్నకి వకవక నవ్వి ఇల్లు గుర్తులు చెప్పాడు.

"మెరక వీధిలో కుడి చేతి వేపు నాలుగో మేడ. అకువచ్చ గేటు. కారు షెడ్డు బయటికే కనిపిస్తూ ఉంటుంది. ఇంటికి ఎదురుగా పోస్టు డబ్బా కూడా ఉంటుంది." నాగరాజు చెప్పిన దొరబాబు ఇంటి గుర్తులు మననం చేసుకుంటూ తిరిగి తన దుకాణంలోకి వచ్చి కూర్చుంది.

బుట్టలోని నంపెంగలు ఓ పాతిక పూలు తాజావి ఏరి తామరాకులో కట్టి వక్కన పెట్టింది.

ఆ రాత్రి ఎలా తెల్లవారిందో మాలచ్చికి తెలియదు.

*** *** ***

ఆ మర్నాడు రోజా కంటె ఓ గడియ ముందే నిద్రలేచి చకచక వన్ను ముగించుకొని రాత్రి మంచాలో పెట్టిన పూలు తీనుకొని మెరక వీధికి బయలుదేరింది.

ఇల్లు నులభంగానే దొరికింది.

షెడ్డులో ఉన్న తెల్ల కారు చూడగానే మాలచ్చి కళ్లు మెరిశాయి. గబగబా గేటు తెరుచుకుని లోపలికి వెళ్లబోయింది.

మొక్కలకి నీళ్లు పెడుతున్న వని కుర్రాడు మాలచ్చిని చూస్తూ -

"ఎవరు కావాలి?" అన్నాడు.

"దొరబా... అదే... అమ్మగారు" అంది కారు కేసి చూపిస్తూ బిడియంగా.

"లోపలి కెళ్లు" అన్నాడు చేత్తో ద్వారం వైపు చూపిస్తూ.

ఇంటి ముందు అందంగా ఉన్న ఆ పూలతోట దాటి టెర్రస్‌లోంచి కొద్దిగా ముందుకి వెళ్లి చీడీలు ఎక్కి ఇంట్లోకి వెళ్లబోయి గడపదగ్గరే ఆగిపోయింది.

"కారు షెడ్డులోనే ఉంది. అదీగాక పొద్దున్నే గనక దొరబాబు ఇంట్లోనే ఉండి ఉంటారా" అనుకుంటూ లోపలికి తొంగి చూసింది. ఇల్లు ఇంద్రభవనంలా ఉంది.



## వీరప్పన్ నకలు

కర్ణాటకలోని కుక్కూర్ గ్రామానికి చెందిన ప్రకాష్ ఉర్ఫ్ అనే ఆసామి అచ్చు కలప దొంగ వీరప్పన్‌లాగా ఉంటాడు. ఒడ్డూ, పొడుగూ, ముక్కూ మొహం అన్నీ అచ్చుగుద్దినట్లు వీరప్పన్‌లాగే ఉంటాయి. దానికి తగ్గట్టు ప్రకాష్ ఉర్ఫ్ తన మీసాలను కూడా వీరప్పన్ మీసాల తరహాలోనే పెంచాడు. దాంతో ఇతరులు ఇతనిని చూసినవుడు వీరప్పన్ అని భ్రమ వడుతూంటారు. ఓసారి పోలీసులు కూడా అలాగే పొరవడి ప్రకాష్‌ను పట్టుకుపోయి నానా హింసలూ పెట్టారు. కుక్కూరు గ్రామస్థులంతా కల్పించుకుని చెబితే గాని వారు ప్రకాష్‌ను వదిలిపెట్టలేదు. పోనీ, ఆ మీసాలను మార్చుకోవయ్యా మహానుభావా అంటే, ప్రకాష్ వినిపించుకోడు. "వీరప్పన్ వెలుగులోకి రాక ముందు నుంచీ నా కీ మీసం ఉంది. ఇప్పు డెందుకు మార్చుకోవాలి?" అంటూ ఎదురు వాదం ప్రారంభిస్తున్నాడట!

సేకరణ : 'మాలిక్' [కందుకూరు]

నబ్బు నీళ్లబకెట్‌లో తడిగుడ్డ ముంచి గచ్చు తుడుస్తున్న వనిమనిషి మాలచ్చిని చూస్తూనే "ఎవరు కావాలి?" అంది.

మాలచ్చి తడబాటుని అణుచుకుంటూ "అమ్మగారు... అమ్మగారు" అంది చేతిలో వూల పొట్లం చూపిస్తూ.

ఇంతలో వక్క గదిలోంచి -

"ఎవరు మంగమ్మ" అన్న నన్నని కంఠం గాజుల రవళి వినిపించింది.

"ఎవరోనమ్మా. ఓ పిల్ల వూలు తీసుకువచ్చింది. మీరు కావాలి అంటూంది."

"అలాగా లోవలికి వంపించు."

"ఇదిగో... అమ్మగారు పిలుస్తున్నారు. లోవలికి వెళ్లు" అంటూ గది కేసి చూపించింది.

మాలచ్చి ఉత్సాహంగా గదిలోకి వ్రవేశించింది.

నుమారు ముప్పై ఏళ్ల వయసు ఉండే ఒక యువతి ... ఆవిడ తలమీంచి స్నానం చేసినట్లు జుత్తు జారు ముడి వేసుకొంది. వెంట్రుకలు తడిపొడిగ కదులుతున్నాయి.

చెక్కిళ్లకి వసువు ఛాయలు. నుదుట, పెద్ద కుంకుమ బొట్టు. తల మీద అక్షింతలు. ఒక మందార వువ్వు జారు ముడిలో పెట్టుకుంది.

మంచి జరీ అంచు చీర ఒంటినిండా బాగా నగలు. కొద్దిగా లావుతో నలువు రంగులో ఉన్నా మంచి కళ గల వర్ఛస్సుతో ఉంది ఆవిడ.

ఆవిడ మంచంలో దిండుకు అనుకుని కూర్చుని ఉంది. చీర కుచ్చెళ్లు పైకి ఎత్తి మడిచింది.

ఆవిడ కాళ్ల దగ్గర నేల మీద ఒక స్త్రీ కూర్చుని ఒక సీసాలోని తైలం చేతిలో పోసుకుని ఆవిడ కాళ్లకి మర్దన చేస్తూంది.

ఆ యజమానురాలి కాళ్లు రెండు నన్నగా పుల్లల్లా చాలా బలహీనంగా ఉన్నాయి. పైగా కొన్త వంకరటింకరగా కూడా ఉన్నాయి.

ఆ కాళ్ల కేసి చూస్తూనే చవ్వున ముఖం తివ్పుకుంది మాలచ్చి. "ఈ.... ఈ.... విడా దొరబాబు పెండ్లం? ఈవిడ కోనమా దొరబాబు రోజు అంత ప్రేమగా వూలు తెస్తాడా? ఊహూ.... ఈవిడ దొరబాబు పెండ్లాం కాకపోవచ్చు." అనుకుంటూ తల ఎత్తిన మాలచ్చి కళ్లు ఆనందంతో విశాలంగా అయ్యాయి.

గోడవారగా కొన్త ఎత్తుగ ఉన్న ఫ్రిజ్ మీద పెద్ద ఫ్రేములో చిరు నవ్వులు చిందిస్తూ నూటులో దొరబాబు కలర్ ఫోటో. కాని... కాని దొరబాబు వక్కనే ఉన్న ఫోటో కేసి చూస్తూ మాలచ్చి ఉలిక్కి వడింది.

ఆ ఫోటో... తన ఎదురుగా మంచంలో ఉన్న కాళ్లు లేని ఆవిడది!

అం...టే... అంటే...

"ఏమిటమ్మా! ఎవరు నువ్వు? వలకరిస్తే మాట్లాడవేమిటి?"

మాలచ్చి బిత్తరపోతూ వ్రశ్న వినిపించిన దిక్కు చూసింది.

"నిన్నే నమ్మాయ్. అట్లా కొయ్యబొమ్మలా నిలునుండిపొయ్యావేంటి? ఎవరు నువ్వు? నీ పేరేమిటి? ఏం వని మీద వచ్చావని మా అమ్మగారు అడుగుతున్నారు." అంతవరకు ఆవిడ కాళ్లకి తైలం రాస్తున్న మనిషి గద్దించటంతో ఈ లోకంలోకి వచ్చింది మాలచ్చి.

ఫోటోలోని దొరబాబు కేసి చెయ్యి పెట్టి చూపిస్తూ "నేను ఆ దొరబాబు గారి పెండ్లాం కోనం అదే... దొరసానమ్మ కోనం వచ్చినాను" అంది.

ఆ మాటకి మంచంలో ఉన్నావిడ ముసిముసిగా నవ్వితే వని మనిషి మాత్రం గలగల నవ్వింది.

"ఆ దొరబాబు గారి పెండ్లాం దొరసానమ్మ ఈవిడే. ఏం వనో చెవ్పు." అంది మంచం కేసి చూపిస్తూ.

"నీ పేరేమిటి?" అంది దొరసానమ్మ.

"నా పేరు మాలచ్చి అండి. మాది వూల దుకాణం అండి."

"అలాగా. ఇంతకి ఏం వని మీద వచ్చావ్?"

మాలచ్చి చేతిలో ఉన్న నంపెంగ వూల పొట్లం దొరసానమ్మకి అందించింది అపురూవంగా.

"రోజూ దొరబాబు సాయంకాలం దీపాలు ఎలిగించే వేళ నా దుకాణంలో మీ కోనం అని వూలు కొంటారండి. ఎందుకో ఐదారు దినాల నుండి ఆయన అగుపించటం లేదండి. నంపెంగలంటే దొరగారికి శానా మక్కువండి. అందుకనే సాయంగా నేనే మీకా వూలిచ్చి ఇషయం ఏంటో కనుక్కొని పోదామని వచ్చానండి" అంది అనలు నంగతి వివరిస్తూ.

"అలాగా?" అంటూ మాలచ్చి కేసి చూస్తూ కొద్దిసేవు నిశ్చేష్టంగా ఉండిపోయింది దొరసానమ్మ.

ఆవిడ ముఖంలో అంతవరకు కదిలిన నవ్వు మాయం అయ్యింది.

ఆవిడ ముఖంలో, క్రమంగా రంగులు మారసాగినయ్. "అయితే నీ దగ్గర ఆయన రోజూ వూలు కొంటారా?" అంది.

"అవును దొరసానమ్మ."

మాలచ్చి తెచ్చిన వూల పొట్లం కేసి చూస్తూ - "ఈ వూలెంత?" అంది.

"నాలుగు రూపాయలు..." అనబోయి నగంలోనే నాలిక్కరుచుకుంటూ -

"నేను డబ్బు కోనం రాలేదండమ్మగోరూ! రోజూ వూలు తీసుకెళ్లే అయ్యగారు ఎందుకు రాలేదో అన్న మనాదితో వచ్చినానండమ్మగోరు! మా కూరగాయల వాళ్లు రోజూ బళ్లమీద ఇటొస్తారు కదండమ్మగోరూ. అళ్లకి దొరగారిల్లు తెలునంటే గుర్తులు వట్టుకొని మిమ్మల్ని నూసిపోదామని వచ్చినానండి. దొరబాబు గోరు రోజూ వూలు కొంటుంటే ఆరికి పెండ్లాం మీద ఎంత ప్రేమో అని చెవ్పుకుంటామండి మేమంతా. అయ్యగారు ఊళ్లో లేరాండి."

దొరసానమ్మ నిట్టూర్పు అవుకొంది.

"లేరు. అవునూ... రోజూ నీ దగ్గర దొరగారు ఎన్ని రూపాయల వూలు తీనుకుంటారు?"

"రెండు రూపాయల వూలండి."

"అలాగా". అంటూ తన కాళ్లకి తైలం రాస్తున్న మనిషికేసి చూస్తూ "మంగమ్మా! లోవలికెళ్లి సీతమ్మని ఆకులో కొన్త వ్రసాదం తెచ్చి ఈ పిల్లకి పెట్టమని చెవ్పు." అని పురమాయించి తలగడా ఎత్తి ఐదు రూపాయల కాగితం తీసి మాలచ్చికి అందించింది.



## కష్టాలు ఎదుర్కొనుట ఎలా ?

ఇది నిజంగా జరిగిన కథ. ఈ కథ విని వివేకానందుడు ఆశ్చర్యపోయాడు.

1896లో వివేకానందస్వామి విదేశీ వర్యటనలో ఉన్నారు. ఫ్రాన్స్ ముఖ్యవట్నం పారిస్‌లో మకాం. వట్టణ వాతావరణంతో విసిగి గ్రామీణ వాతావరణం కోనం పారిస్ నగర వరినర గ్రామాలకు వయనమయ్యాడు. ఆయనను ఒక నంవన్నురాలు అనునరించింది. వివేకానందుడు చక్కగా ఫ్రెంచ్ భాష మాట్లాడటం నేర్చుకున్నాడు.

అది నాలుగు గుర్రాల గుర్రవు బగ్గీ. ఆ బగ్గీలో వివేకానందుడు, ఆ నంవన్నురాలు ఎక్కారు. వారుభయుల మాటల నందర్భంలో "ఈ బగ్గీ యజమాని చక్కని ఫ్రెంచ్ భాష మాట్లాడగలడు" అని నంవన్నురాలు స్వామికి చెప్పింది.

గుర్రాలు వరుగెత్తుతున్నాయి. ఒక వీధికి చేరుకున్నాయి. ఆ వీథిలో గుర్రవు బగ్గీ తోలుతున్న వ్యక్తి బగ్గీని ఆపి దిగాడు. వానికి ఎదురుగా ఒక వరిచారిక ఒక బాలుడిని తీనుకువచ్చుచున్నది. ఆ పిల్లను ఎత్తుకుని ముద్దాడాడు. ఆదరము, అభిమానము కొట్టొచ్చేలాగున బగ్గీ అతను ఆ పిల్లలను హృదయానికి దగ్గరగా తీనుకున్నాడు. ఆ పిల్లవాడు చూస్తుంటే నంపన్న కుటుంబానికి చెందినట్లు కనవడుతున్నాడు. ఈయన చూస్తే గుర్రబ్బగ్గీ తోలేవాడు. ఆ పిల్లవానిపై ఈయన కెందు కింత మమకారం అనుకుంది ఆ స్త్రీ. కుతూహలాన్ని అవుకోలేక గుర్రబగ్గీవాడిని వ్రశ్నించింది.

"ఆ పిల్లవా డెవరు?"

"మీరు విన్నారా - పారిస్ నగరంలో .... బ్యాంకు గురించి?"

"అవును విన్నాను. అది చాలా పెద్ద పేరున్న బ్యాంకు. ప్రస్తుతం ఆ బ్యాంకు లేదే!"

"ఆ .బ్యాంకు నష్టాలలో వడుతున్నదని గ్రహించాను. ఒక ఇల్లు అద్దెకు తీనుకుని నా భార్యా బిడ్డలను ఉంచాను. వారి సేవలకు ఒక వరిచారికను నియమించాను. మిగిలిన డబ్బుతో గుర్రబ్బగ్గీ కొనుక్కున్నాను. దీనిపై వచ్చిన డబ్బుతో ఇల్లు సాకుతూ కాలక్షేవం చేస్తున్నాను. బ్యాంకుకు రావలసిన బాకీలు వనూలు కాగానే బ్యాంకులో దాచుకున్న ఖాతా దారులకు వెళ్లవలసిన పైకం ఇచ్చి మళ్లీ బ్యాంకును నడుపుతాను!" అన్నాడు గుర్రబ్బగ్గీవాడు.

ఆ మాటలు విన్న వివేకానందుడు నంతోషించి, "ఆయన అనుభవ వేదాంతి!" అన్నాడు. వరిస్థితులకు లోను కాలేదు. అతని ఆత్మవిశ్వానం కొనియాడబడు గాక!

జె. కొండబాబు [కొసింకోట]

కాని మాలచ్చి తీసుకోలేదు.

"వద్దండి అమ్మగారూ! నేను డబ్బు కోసం పూలు తీసుకురాలేదండి. దుకాణం మీద కూనుంటే ఎన్ని పూలు సెల్లిపోతాయండి. ఊరికే మిమ్మల్ని ఓ పాలి సూసిపోదామన్న బెమతో వచ్చానండి."

దొరసానమ్మ చిన్నగా మృదువుగా నవ్వింది.

"ఎలా అయితే నేం వచ్చావు కదా? తీసుకో. పెద్దవాళ్లు ఇస్తుంటే కాదనకూడదు. ఎప్పుడైనా వస్తూ ఉండు." అంది.

మాలచ్చి డబ్బు తీసుకొంటూంటే "ప్రసాదం, తీసుకొని వెళ్లు" అంటూ మంచంలో వాలి అలసటగా కళ్లు మూసుకుంది.

"రా అమ్మాయి" అన్న పిలుపు వినిపించటంతో వరండాలోకి వచ్చింది.

అరిటాకులో పులిహోర, దద్దోజనం, కొబ్బరి ముక్క, అరటి పండు, ఓ గులాబి పువ్వు ఉన్నాయి.

"ఇంద తీసుకో. ప్రతి శనివారం మా అమ్మగారు గుళ్లో అర్చన చేయిస్తారు" అంది సీతమ్మ.

మాలచ్చి కళ్లకద్దుకుని ప్రసాదం తీసుకొని ఇవతలకి వచ్చింది.

గడపదాకా వెనకాలే వచ్చిన మంగమ్మ - "ఇదిగో అమ్మాయ్" అంటూ పిలిచింది.

"ఏమిటి?" అన్నట్టు మాలచ్చి ఆవిడ కేసి చూసింది.

"అయితే మా దొరగారు రోజూ నీ దగ్గర పూలు తీసుకొంటారా?"

"అవును. రోజూ సాయంత్రం దీపాలు వెలిగించే వేళ మా దుకాణం దగ్గర పూలు కొంటారు."



మీరు మనిషే కాదుగా!

[భార్యా భర్తలు పోట్లాడుకుంటున్నారు]

భర్త: మనిషి కో మాట, గొడ్డు కో దెబ్బ అన్నారు పెద్దలు.
భార్య: ఇక నుంచి పెద్దలు చెప్పిన ఆ మాటకి విలువనిచ్చి మిమ్మల్ని ఒక్క మాట కూడా అనదల్చుకోలేదు.

డి. నరేంద్ర [చీరివాడ]

"కాని రోజూ మా అయ్యగారు ఇంటికి వచ్చేది ఎప్పుడో తెలుసా? అర్ధరాత్రి దాటాకనే?"

"ఆఁ....!?"

"అవును. మా అయ్యగారు రోజూ నీ దగ్గర పూలు కొనేమాట నిజం అయితే ఆ పూలు మా అమ్మగారి కోసం మాత్రం కాదు."

"మరి?" మాలచ్చికి అర్థం అయ్యీ అవ్వనట్లుంది.

మంగమ్మ వంకరగా నవ్వింది. రహస్యం చెపుతున్నట్లు అంది.

"మా అయ్యగారికి ఓ స్నేహితురాలుంది. ఆఫీను కాగానే అక్కడికే వెడతాడు. మా అమ్మగార్ని చూశావు కదా? చిన్నప్పట్నుంచి కాళ్లు లేవు. కాని ఈ ఆస్థి అంతా ఆవిడదే. డబ్బుకి ఆశపడి అయ్యగారు ఈ పెళ్లి చేసుకున్నాడు. కాని ఆయన సరదాలు ఆయన...."

"మంగమ్మా"

మంగమ్మ నోరు ఠక్కున మూతపడింది.

"దొరసానమ్మ పిలుస్తూంది. వెడతాను. అయినా ఇవన్నీ నీ కెందుకులే అమ్మాయి. చిన్నపిల్లవి. పోయిరా... పో..." మంగమ్మ హడావుడిగా లోపలికి పరిగెత్తింది. "వస్తున్నానమ్మా" అంటూ.

కాని ఒక్క క్షణం మాలచ్చికి ఎటూ తోచలేదు.

"మా అయ్యగారు నీ దగ్గరకు రోజూ పూలు తీసుకునే మాట నిజం అయితే ఆ పూలు మా అమ్మగారి కోసం మాత్రం కాదు. ఆయనకి ఓ స్నేహితురాలుంది."

మంగమ్మ మాటలు చెవుల్లో సీసం కరిగించి పోసినంత బాధ కలిగిస్తున్నాయి.

"! సూటు బూటు, కారు హోదా లేకపోయినా దొరబాబులా తనని ప్రేమగా చూసుకొనే భర్త కావాలని కోరుకుంది. కాని... కాని... ఊహు... తనకి ఇలాంటి ప్రేమ అక్కర్లేదు. అక్కర్లేదు..."

ఆకులో ప్రసాదాన్ని మూటకట్టినట్లు కొంగులో వడేసుకొని రివ్వున తన ఇంటి వైపు పరిగెత్తింది మాలచ్చి.

